ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యానికి మేలు

● ప్రకృతి ప్రేమికుడు సురేశ్ గుప్తా

గరిడేపల్లి, నవంబర్ 6 : ప్రకృతి వ్యవసాయంతో నేల ఆరోగ్యంతోపాటు మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రకృతి ప్రేమికుడు సురేశ్ గుప్తా అన్నారు. మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రకృతి ఉత్పత్తుల ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం రైతుల సమావేశంలో మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయంతో పంటలు పండించి తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు. దేశీ ఆవుల పెంపకంలో లాభాలను వివరించారు. కేవీకే ఇన్‌చార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి.నరేశ్, లయోలా అకాడమీ అగ్రికల్చర్ ఇన్‌చార్జి జె.థామస్ ఎస్‌జ్, కేవీకే శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, సీహెచ్ నరేశ్, టి.మాధురి, ఎన్.సుగంధి, ఎ.నరేశ్, లయోలా అకాడమీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.రాగిణి, జమీన, ఉదయ్ భార్గవ్, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ప్రకృతి ప్రేమికుడు సురేశ్ గుప్తా

అందని ఉచిత చేప పిల్లలు.. సొంతంగా పోసుకున్న మత్స్యకారులు

నేరేడుచర్ల, నవంబర్ 6 : రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను అందిస్తుందని ఎదురు చూసినప్పటికీ నిరాశే ఎదురైందని, అందుకే చెరువు సొసైటీ సభ్యులం కలిసి చేప పిల్లలు కొనుగోలు చేసి చెరువులో వదిలినట్లు పెంచికల్ దిన్నె మత్స్య సొసైటీ సభ్యుడు ఇంజమూరి వెంకటయ్య తెలిపారు. మండలంలోని పెంచికల్‌దిన్నె ఊర చెరువులో బుధవారం సొసైటీ సభ్యులతో కలిసి చేప పిల్లలను పోసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను సప్లయ్ చేస్తుందని ఇప్పటివరకు ఎదురు చూసినా సరఫరా చేయలేదన్నారు. దీంతో తాము స్వచ్ఛందంగా బొచ్చ, రవ్వ, రాగండి, గడ్డి చేప రకాల 1.10 లక్షల చేప పిల్లలను చెరువులో పోసినట్లు తెలిపారు. సొసైటీ సభ్యులు నర్సయ్య, నాగయ్య, లచ్చయ్య, వెంకటయ్య, మట్టయ్య, రాంబాబు, సైదులు, ఉషేన్, శ్రీను, రాములు, బాలకృష్ణ, మధు, శ్రీను పాల్గొన్నారు.

పెంచికల్ దిన్నె ఊరచెరువులో చేప పిల్లలు వదులుతున్న సొసైటీ సభ్యులు

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ధనుంజనాయుడు

సూర్యాపేటటౌన్, నవంబర్ 6 : బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన దూళిపాళ ధనుంజయనాయుడును బుధవారం స్థానిక ధర్మభిక్షం భవన్‌లో సీపీఐ జాతీయ సమితి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ధనుంజయనాయుడు మాట్లాడుతూ 5శాతం కూడా లేని ఈబీసీలకు 10శాతం రిజర్వేషన్ కల్పించడం దుర్మార్గమైన చర్య అన్నారు. బీసీల పాలిట శాపంగా మారిన జీఓ 29ను రద్దు చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కేటాయించాలని కోరారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ప్రజా సంఘాల నాయకులు యేసురత్నం, కంబాల శ్రీనివాస్, మేకల శ్రీనివాస్ రావు, దొడ్డ వెంకటయ్య, రాజు, యల్లావుల రాములు, నారాయణరెడ్డి ఉన్నారు.

ధనుంజయనాయుడును సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి

సర్వారం పీఏసీఎస్ అవిశ్వాస సమావేశం నిలుపుదల

గరిడేపల్లి, నవంబర్ 6 : సర్వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం జరగాల్సిన అవిశ్వాస సమావేశాన్ని నిలుపుదల చేస్తున్నట్లు డీసీఓ పద్మ ఉత్తర్వులు జారీ చేశారు. సంఘంలోని పాలకవర్గం సభ్యుల్లో మెజార్టీ సభ్యులు ఏడుగురు అనివార్య కారణాల వల్ల పదవికి రాజీనామా చేయడంతో అవిశ్వాస సమావేశాన్ని నిలిపివేసినట్లు ఆమె ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అవినీతి సీఈఓ కోసం డైరెక్టర్లు రాజీనామా : పీఏసీఎస్ చైర్మన్ శంభిరెడ్డి

అవినీతి సీఈఓ కోసం సంఘంలోని ఏడుగురు డైరెక్టర్లు రాజీనామా చేయడం దుర్మార్గమైన చర్య అని సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత సంవత్సరం ఒకసారి అవిశ్వాసం పెట్టగా వీగిపోయిందని, చైర్మన్ పదవి నుంచి తనను దించాలని మరోసారి అవిశ్వాస తీర్మానం పెట్టి విఫలమయ్యారని తెలిపారు. అవినీతితో సస్పెండ్ అయిన సీఈఓ అడుగుజాడల్లో నడిచి, కాసుల కక్కుర్తి పడి చివరకు రాజీనామా చేసి ఎవరి గోతిలో వారే పడి విజ్ఞతను కోల్పోయారన్నారు. సంఘం అభివృద్ధి కోసం పని చేస్తున్నానని, నష్టాల్లో ఉన్న సంఘాన్ని లాభాల్లోకి తీసుకెళ్తున్నానని ఆయన తెలిపారు.

వీరంరెడ్డి శంభిరెడ్డి

లక్ష్మీనరసింహుడికి ఘనంగా గరుడ వాహన సేవ

మఠంపల్లి, నవంబర్ 6 : మండల పరిధిలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో బుధవారం స్వామివారి నిత్యకల్యాణాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం గరుడవాహనంపై ఆలయ పురవీధులలో ఊరేగించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చౌటపల్లి ఆలయ ఈఓగా శంభిరెడ్డి

మఠంపల్లి, నవంబర్ 6 : మండలంలోని చౌటపల్లి వేణుగోపాల స్వామి, రామలింగేశ్వరస్వామి దేవాలయ ఈఓగా మేళ్లచెర్వు రామ మందిరం ఈఓ నాగెళ్ల శంభిరెడ్డి బుధవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు అదనపు బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పల్లేటి లక్ష్మణ్

సూర్యాపేట టౌన్, నవంబర్ 6 : ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్‌గా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పల్లేటి లక్ష్మణ్‌ను నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ నియామకపత్రం అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). TATA ACE GOLD BS VI PETROL, TS29TB0069.
2). TATA ACE GOLD BS VI DIESEL TS29TB5373.
3). TATA ACE GOLD BS VI DIESEL TS29TB7669.
4). TATA ACE GOLD BS VI DIESEL, TS29TB9051.
5). BAJAJ MAXIMA DIESEL, BS VI, TS29TB7546.
Cell: 7337351819
D.No.797, 1st floor Bharath Reddy Complex, Opp : MRO Office, Mani Road, Kodad-508206

PLOT FOR SALE
Warangal Highway @ Bhongiri HMDA Layout, 150 Sq. yd. Price: 4 Lakh, Project by Incredible India, Name as Wild Stone Project. Contact: 9518784330

PLOT FOR SALE
★ గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

WANTED HELPERS
★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు ''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం||లు. No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

CHANGE OF NAME
★ I, AFREEN KHANAM (Old Name) W/o. ABDUL HAMEED KHAN, R/o. H.No: 2-1-260, STREET: DUBBA WADA, Mandal: METPALLY-505325, District Jagtial, Telangana, Have changed my name as AFREEN NAAZ.
NTK-325733

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు వెలుబుచ్చిన లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, నవంబర్ 6 : ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సరైన సమాచారం ఇవ్వాలని, తప్పుడు సమాచారం ఇవ్వొద్దని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. సూర్యాపేట మున్సిపాల్టీలోని 16వ వార్డు 100 ఫీట్ రోడ్ వద్ద బుధవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్ట వద్దని, అన్ని కుటుంబాల నుంచి సమగ్రంగా వివరాలు సేకరించాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు పోవద్దని, వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. 6 నుంచి 7వరకు హౌస్ లిఫ్టింగ్ సర్వే చేస్తారని, తదుపరి 8నుంచి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పకడ్బందీగా ఇంటింటి సర్వే నిర్వహించాలని, ఇందుకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను, జిల్లా నోడల్ అధికారులను నియమించామని తెలిపారు. 8నుంచి సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఈ సర్వేలో ప్రతి కుటుంబం బుక్‌లెట్‌లో పొందుపర్చిన కుటుంబ వివరాలు నమోదు చేస్తారని అన్నారు. జిల్లాలో 23మండలాలు, మున్సిపాల్టీలు కలిపి మొత్తం 3,57,071 ఇండ్లు ఉన్నాయని, వీటి సర్వే నిమిత్తం 2,601 మంది ఎన్యుమరేటర్స్, 263మంది సూపర్‌వైజర్లను నియమించామని చెప్పారు. సర్వే వివరాలను ఏ రోజుకా రోజు డేటా ఎంట్రీ చేస్తారని తెలిపారు. ఆర్డీఓ వేణు మాధవరావు, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, ఆర్ఐ శ్రీధర్, స్పెషల్ అధికారి శ్రీనివాస్‌నాయక్, సూపర్‌వైజర్లు ప్రసిద్దు, ఎన్యుమరేటర్ నాగమణి పాల్గొన్నారు.

తిరుమలగిరి : కొత్త చెరువు తండాలో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్

తిరుమలగిరి : మండల పరిధిలోని కొత్త చెరువు తండాలో సమగ్ర కుటుంబ సర్వేను అదనపు కలెక్టర్ రాంబాబు పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా మండల పరిధిలోని కోక్యాతండా, మామిడాల గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలని తెలిపారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి నర్సింహారావు, తాసీల్దార్ హరిప్రసాద్, ఎంపీడీఓ లాజర్, ఎంపీఓ భీమ్‌సింగ్ ఉన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని చిల్లేపల్లిలో బుధవారం ఇంటింటికీ అతికిస్తున్న సర్వే స్టిక్కర్లను మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్ పరిశీలించారు. ఆయన వెంట తాసీల్దార్ సైదులు, ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేట్లు ఉన్నారు.

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లి గ్రామంలో బుధవారం సర్వేను తాసీల్దార్ మంగా రాథోడ్ ప్రారంభించారు.

చిలుకూరు : సమగ్ర కుటుంబ సర్వేకు మండల వ్యాప్తంగా 92 బ్లాకులు ఏర్పాటు చేసినట్లు ఆర్డీఓ సూర్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి రామచంద్రయ్య తెలిపారు. చిలుకూరులో బుధవారం సర్వే ప్రక్రియను వారు వేర్వేరుగా పరిశీలించారు. తాసీల్దార్ ధ్రువకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, ఎంపీఓ జగదీశ్, ఎంఈవో గురవయ్య, ఏఎస్ఓ అశోక్, గ్రామకార్యదర్శి షరీఫుద్దీన్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ తాసీల్దార్ లాలునాయక్‌తో కలిసి అనంతారం గ్రామంలో సర్వేను పరిశీలించారు. అనంతరం సింగారెడ్డిపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. వారి వెంట ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ రవి, ఎంఈఓ నకిరెకంటి రవి, ఏపీఎం అజయ్‌నాయక్, కార్యదర్శి సోమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బేగం, దంతాల వెంకటేశ్వర్లు, రవి, స్వరూప, చంద్రకళ, శైలజ, లలితమ్మ, గీత పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : అనంతారంలో సర్వే వివరాలు తెలుసుకుంటున్న మండల ప్రత్యేక అధికారి ప్రసాద్

అర్వపల్లి : మండలంలో 81 మంది ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్నారు. రామన్నగూడెంలో సర్వేను మండల స్పెషల్ అధికారి శ్రీధర్‌రెడ్డి, తాసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు పరిశీలించారు. అనంతరం కంచమర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. వారి వెంట ఏపీఎం వలిశెట్టి మల్లేశ్, ఏఈఓ సత్యం ఉన్నారు.

రైతు శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తా : వెంకన్న యాదవ్

తుంగతుర్తి, నవంబర్ 6 : రైతు శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తానని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా వ్యవసాయ అధికారులు, పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్ డీలర్ల అసిసోయేషన్ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. ఏడీఏ బాలకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులు నాగేశ్వర్‌రావు, గణేశ్, కృష్ణకాంత్, మురళి, మల్లారెడ్డి, పెస్ట్ సైడ్స్, ఫర్టిలైజర్ డీలర్ల అసిసోయేషన్ డివిజన్ అధ్యక్షుడు పూసపెల్లి యాదగిరి, సోమ వెంకన్న, ఈశ్వరయ్య, నాగిరెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్ రాంబాబు

తుంగతుర్తి, నవంబర్ 6 : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు నిర్వాహకులకు సూచించారు. మండల పరిధిలోని రామన్నగూడెం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. అనంతరం తాశీల్దార్ కార్యాలయానికి చేరుకొని సమగ్ర కుటుంబ సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాసీల్దార్ దయానందం, ఎంపీడీఓ శేషుకుమార్, ఏపీఎం రాంబాబు, వ్యవసాయ అధికారులు, ఐకేపీ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

మునగాల వాసి నాగరాజుకు డాక్టరేట్

కోదాడ, నవంబర్ 6 : మునగాల మండలంలోని రేపాల వాసి సోంపంగు నాగరాజు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ను అందుకున్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పబ్లిక్, ప్రైవేట్ రంగ బ్యాంకుల ఉద్యోగులపై వృత్తిపరమైన ఒత్తిడి ప్రభావం అంశంపై ఓయూ ప్రొఫెసర్ డి. రాములు మార్గదర్శకత్వంలో తాను థీసెస్‌ను సమర్పించినట్టు తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

చిలుకూరు, నవంబర్ 70 : మండలంలోని కొండాపురంలో బుధవారం విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందాడు. మృతుడి బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన యరమళ్ల నాగరాజు (41) కూలీ పనులు చేసుకుంటూ అప్పుడప్పుడు పండుగలు, శుభకార్యాలకు మైక్ సెట్లు పెడుతూ జీవనం సాగిస్తున్నాడు. నాగుల చవితి సందర్భంగా గ్రామంలోని నాగదేవత దేవాలయానికి మంగళవారం మైక్ సెట్లు, లైటింగ్ ఏర్పాటు చేశారు. వాటిని తీసేందుకు ఇనుప నిచ్చెనతో దేవాలయం పైకి ఎక్కే క్రమంలో పక్కనే ఉన్న 11 కేవీ వైర్లు తగిలి విద్యుత్ షాకుకు గురయ్యాడు. వెంటనే స్థానికులు అతన్ని కోదాడ వైద్యశాలకు తీసుకెళ్లారు. అప్పటికే నాగరాజు మృతిచెందినట్లు డాక్టర్లు చెప్పారు. మృతుడి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంబాబు తెలిపారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

నూతనకల్ ; నవంబర్ 6 : మండల పరిధిలోని మిర్యాల గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు తల్లుల సమక్షంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మ, టీచర్లు ఉపేంద్ర, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

తిరుమలగిరి : మండలంలోని జలాల్‌పురం గ్రామానికి చెందిన రైతు నాలి మల్లయ్యకు చెందిన పాడిగేదె కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలకు తగిలి బుధవారం మృతిచెందింది. దీని విలువ సుమారు 50 వేలు ఉంటుందని రైతు వాపోయాడు.

సీసీ పనులు ప్రారంభం

పాలకవీడు, నవంబర్ 6 : మండలంలోని నర్లింగులగూడెం వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో సీసీ నిర్మాణం కోసం దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం రూ. 5లక్షలు అందించగా బుధవారం మాజీ ఎంపీపీ భూక్యాగోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాలోతు మోతీలాల్‌లు కలిసి పనులను ప్రారంభించారు. దక్కన్ యాజమాన్యం నాగమల్లేశ్వర్‌రావు, నాయకులు రమేశ్, గిరిబాబు, వీరనారాయణ, వాజిద్, కోటయ్య, సూర్యనారాయణ, అంకయ్య, నాగయ్య, నాగు, నర్సింహ, మోహన్‌రావు, మహేశ్, నరేందర్, శ్రీను ఉన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మఠంపల్లి, నవంబర్ 6 : అక్రమంగా తరలిస్తున్న 80క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బుధవారం మట్టపల్లి అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ రామాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం మఠంపల్లి మండలంలోని పలు గ్రామాలు, తండాల్లో పలువురి నుంచి కొనుగోలు చేసి రేషన్ బియ్యాన్ని మూడు బొలెరో వాహనాల్లో ఆంధ్రాకు తరలిస్తున్నారు. మట్టపల్లి కృష్ణానది వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు దగ్గర 80 క్వింటాళ్లను పట్టుకున్నట్లు తెలిపారు. నిందితులు పరారీలో ఉన్నారని, కేసు దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

'మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలి'

గరిడేపల్లి, నవంబర్ 6 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలని మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి డిమాండ్ చేశారు. మండలంలోని గానుగబండలో జరిగిన మహిళా సమాఖ్య మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షురాలిగా షేక్ హిమాంబీ, ఉపాధ్యక్షురాలిగా షేక్ మౌనిష, కార్యదర్శిగా రెబ్బా మల్లీశ్వరి, సహాయ కార్యదర్శిగా మంగమ్మ, కోశాధికారిగా సైదమ్మను ఎన్నుకున్నారు. సుజాత, నరసింహ, లక్ష్మమ్మ, సావిత్రమ్మ, వీరమ్మ, అక్కమ్మ, పద్మ, భవాని పాల్గొన్నారు.

స్థలం విషయంలో వివాదం.. తల్లిపై దాడి

మేళ్లచెర్వు, నవంబర్ 6 : మండల పరిధిలోని వెల్లటూరులో బుధవారం స్థల విషయంలో జరిగిన వివాదంలో కుమారుడి చేతిలో తల్లికి గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన రౌతు సైదమ్మకు సువర్ణరాజు, నాగరాజు ఇద్దరు కుమారులు. తల్లి తన చిన్న కొడుకు నాగరాజు దగ్గర ఉంటున్నది. ఇంటి పక్కన ఉన్న స్థలం విషయంలో బుధవారం సువర్ణరాజు తన తమ్ముడు నాగరాజుతో గొడవ పడుతుండగా తల్లి అడ్డుపడింది. దీంతో కర్ర, రాయితో ఆమె తలమీద కొట్టడంతో తీవ్రగాయమైంది. సైదమ్మను చికిత్స నిమిత్తం తొలుత హుజూర్‌నగర్‌కు అక్కడి నుంచి కోదాడకు తరలించారు. దీనిపై ఫిర్యాదు అందిందని ఎస్ఐ పరమేశ్ తెలిపారు.

హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా రామారావు

హుజూర్‌నగర్, నవంబర్ 6 : హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా రామారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం ఆయనను సన్మానించింది.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షుడిగా బాబురావు

హుజూర్‌నగర్, నవంబర్ 6 : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడి దగ్గుపాటి బాబురావు బుధవారం ఎన్నికయ్యారు. ఎస్సీ వర్గీకరణను నిలిపివేసేందుకు నిరంతర పోరాటం చేస్తామన్నారు.

24న మున్నూరుకాపు కార్తిక వనభోజనాలు

నేరేడుచర్ల, నవంబర్ 6 : నేరేడుచర్ల పట్టణంలో ఈ నెల 24న నిర్వహించే మున్నూరు కాపు కార్తిక వనభోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు అంబటి నాగేశ్వర్‌రావు కోరారు. స్థానికంగా బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వనభోజన కార్యక్రమానికి పట్టణంలోని మున్నూరు కాపు కుల బంధువులందరూ హాజరు కావాలని తెలిపారు. డి. ధనుంజయనాయుడు, బాల వెంకటేశ్వర్లు, కోరాటి రామకృష్ణ, వెన్నం సురేశ్, ఎడ్ల వీరయ్య, కటూరి మహేశ్, జంపాల రాకేశ్, తాళ్లూరి రంగయ్య, లక్ష్మయ్య ఉన్నారు.

ఎర్రవరం ఆలయానికి విరాళం

కోదాడ రూరల్, నవంబర్ 6 : మండల పరిధి ఎర్రవరం దుళ్లగుట్ట బాలఉగ్ర లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఏపీ ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం మక్కపేట గ్రామానికి చెందిన నెల్లూరి రమేశ్, మాలతి దంపతులు ఆలయ నిర్మాణానికి రూ.50,116లు విరాళం బుధవారం అందించారు. కట్టా పూర్ణ చందర్‌రావు, నాగేంద్రమ్మ, సాహితి, లాస్యశ్రీ పాల్గొన్నారు.

సహకార సంఘం చైర్మన్‌కు సన్మానం

గరిడేపల్లి, నవంబర్ 6 : మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ క్రిప్టో ఆర్‌జీబీ మెంబర్ అయిన సందర్భంగా బుధవారం స్థానికంగా ఆయనను పలువురు నాయకులు సన్మానించారు. మాజీ సర్పంచ్ మంగళగిరి నాగరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ మంగళగిరి కృష్ణ, భిక్షంరెడ్డి, నగిరికంటి యాదగిరి, గుండెపూరి రమేశ్, సతీశ్, ఆర్.నాగరాజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

తిరుమలగిరి, నవంబర్ 6 : మండల పరిధి తొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా వెల్ఫేర్ అధికారి నర్సింగరావు బుధవారం పరిశీలించారు. రికార్డులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంగమ్మ, అంగన్‌వాడీ టీచర్ మంజుల తదితరులు ఉన్నారు.

విద్యార్థి అమరులకు జోహార్లు

కోదాడ రూరల్, నవంబర్ 6 : కోదాడలోని వాగ్దేవి కళాశాలలో బుధవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ర్యాలీని నిర్వహించారు. పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు డి.వేణు, అక్షయ్, శ్రావ్య, త్రివేణి, రమ్య, మణికంఠ, కిరణ్, జ్యోతి, సిరి పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీ

హుజూర్‌నగర్, నవంబర్ 6 : జిల్లా మత్స్య సహకార సంఘ అధికారి నాగునాయక్ ఆదేశాల మేరకు బుధవారం చేప పిల్లలను పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మత్స్య సొసైటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆఫీసర్ ఉపేందర్ మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు రవ్వ,బొచ్చ, బంగారు తీగ మొత్తం 7లక్షల చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారులు సుమలత, మల్లికార్జున్, సుజాత, సతీశ్, సుజాత పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో చేప పిల్లలను పంపిణీ చేస్తున్న మత్స్య శాఖ అధికారులు

నాగులపాటి అన్నారంలో మండాది మల్లమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జగదీశ్‌రెడ్డి

పలు కుటుంబాలకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

పెన్‌పహాడ్, నవంబర్ 6 : మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గార్లపాటి అరవింద్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన కొండపర్తి సత్యనారాయణచారి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మండాది రమేశ్ తల్లి మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగులపాటి అన్నారం మాజీ సర్పంచ్ ధనియాకుల కోటమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మారిపెద్ద శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, నాతల జనాకిరాంరెడ్డి, తుముల ఇంద్రసేనారావు, జూలకంటి వెంకటరెడ్డి, పాదిల నాగార్జున, ఉప్పల ఆనంద్, షేక్ బాషా, యాగడి మురళి, సత్యనారాయణ, మీసాల లింగయ్య, మీసాల లచ్చయ్య, వినోద్, దాసరి శ్రీను, బిట్టు నాగేశ్వర్‌రావు, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, రామినేని కృష్ణయ్య, నల్లపు శ్రీను, దాచేపల్లి సుధాకర్ ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సైబర్ సెక్యూరిటీ సెల్ డీఎస్పీ శ్రీనివాస్‌రావు

సూర్యాపేట టౌన్, నవంబర్ 6 : సైబర్ నేరాలపై సీనియర్ సిటిజన్స్ జాగ్రత్తగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ సెల్ డీఎస్పీ శ్రీనివాస్‌రావు అన్నారు. సూర్యాపేట పట్టణంలోని పబ్లిక్‌క్లబ్ ఆడిటోరియంలో బుధవారం సీనియర్ సిటిజన్స్‌కు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ టెక్నాలజీ పెరిగినందున అందరూ స్మార్ట్‌ఫోన్లు వాడుతున్నారని, ఫేస్‌బుక్, వాట్సాప్, స్కైప్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరగాళ్లు మోసం చేసే అవకాశం ఉందని తెలిపారు. ఎవరైనా సైబర్ మోసాల బారిన పడితే వెంటనే 1930గానీ www.cybercrime.gov.inకుగానీ ఫిర్యాదు చేస్తే అకౌంట్ ఫ్రీజ్ చేసి డబ్బులు తిరిగి ఇప్పించే అవకాశం ఉంటుందన్నారు. సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐ గోపీకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

సూర్యాపేటలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాస్‌రావు

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి :ఎస్ఐ

నేరేడుచర్ల : సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రవీందర్ నాయక్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని శివాజీనగర్‌లో బుధవారం పోలీస్ కళా బృందంతో డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కౌన్సిలర్ లలితా భరత్, కానిస్టేబుల్ లింగయ్య, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు మధు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ నాగార్జున పాల్గొన్నారు.

నేరేడుచర్లలో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీస్ కళాబృందం

బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ

తుంగతుర్తి, నవంబర్ 6 : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగంధర్‌రావు బుధవారం పరామర్శించారు. గుడితండాలో ఇటీవల మరణించిన గుగులోతు మల్సూర్ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గానుగుబండ గ్రామానికి చెందిన గుండగాని సూర్యప్రకాశ్ తల్లి సోమక్క ఇటీవల మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, తునికి సాయిలుగౌడ్, గుగులోతు పుణ్యానాయక్, రవి నాయక్, ధారాసింగ్, గుండగాని రాములు గౌడ్, దుర్గయ్య, గోపగాని వెంకన్న, శ్రీహరి, వీరన్న, శ్రీనివాస్ ఉన్నారు.


గుగులోతు మల్సూర్ నాయక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గుజ్జ యుగంధర్‌రావు

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

● ఇండియన్ లాయర్స్ అసోసియేషన్

కోదాడ, నవంబర్ 6 : ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే రెండో జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అసోసియేషన్ నాయకులు తెలిపారు. కోదాడ పట్టణంలోని స్థానిక కోర్టు ఆవరణలో బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి ఆధ్వర్యంలో సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ బాధ్యులు బొమ్మగాని శ్రీనివాస్, కోదాడ బాధ్యులు, గట్ల నరసింహారావు, మురళి, రమేశ్, రాజారామ్, శ్రీధర్, పాలేటి నాగేశ్వర్‌రావు, అబ్దుల్ రహీం, ఈదుల కృష్ణయ్య, రంజాన్‌పాషా, చలం, మంద వెంకటేశ్వర్లు, రంగారావు, సీతారామరాజు, మల్లికార్జున్, గోవర్ధన్ పాల్గొన్నారు.

జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

'నవగ్రహాలు ధ్వంసం చేసిన వారిని అరెస్ట్ చేయాలి'

నేరేడుచర్ల, నవంబర్ 6 : హైదరాబాద్ శంషాబాద్ మున్సిపాలిటీలోని హనుమాన్ టెంపుల్‌లో నవగ్రహాలు ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర సభ్యుడు చిన్నపల్లి శ్రీను గురుస్వామి డిమాండ్ చేశారు. అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు బుధవారం నేరేడుచర్ల అయ్యప్ప ఆలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కొత్తూరు వెంకటేశ్వర్లు, అయిల శ్రీను, చిట్యాల శ్రీను, మాలధారులు పాల్గొన్నారు.

'వరి కోత మిషన్ల కృత్రిమ కొరత సృష్టిస్తున్న ఏజెంట్లు'

నేరేడుచర్ల, నవంబర్ 6 : వరి పొలాల కోతలు ప్రారంభమైన నేపథ్యంలో వరి కోత మిషన్లకు అధిక రేట్లు పెంచుతూ ఏజెంట్లు కొరత సృష్టిస్తున్నారని కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు కత్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరి కోత మిషన్లు గతంలో గంటకు రూ. 3వేలు ఉండగా ప్రస్తుతం రూ. 3,500 తీసుకుంటున్నారని, ఏజెంట్లు సిండికేట్ అయి మిషన్ల కొతర సృష్టిస్తున్నారని తెలిపారు. అధికారులు చొరవ తీసుకొని వరి కోత మిషన్లు కొరత సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు చెప్పాలి

నడిగూడెం, నవంబర్ 6 : విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని కాంప్లెక్స్ చైర్మన్, హెచ్ఎం జి. పద్మావతి అన్నారు. మండలం పరిధిలోని తెల్లబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రాథమికోన్నత పాఠశాలల కాంప్లెక్స్ సమావేశంలో (భౌతికశాస్త్రం) ఆమె మాట్లాడారు. మెళకువలు నేర్చుకొని విద్యార్థులకు పాఠాలు బోధించాలని సూచించారు. రిసోర్స్ పర్సన్‌లుగా రమేశ్ బాబు, ఉమామహేశ్వర్‌రావు, మిరాజుద్దీన్ వ్యవహరించారు. సీఆర్పీ నందిగామ రామారావు, ఉపాధ్యాయులు శ్రీనివాసు, రాంబాబు, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం ప్రారంభం

నూతనకల్, నవంబర్ 6 : మాలధారణ స్వాములకు శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంలో తుంగతుర్తి సీఐ శ్రీనివాస్ ప్రారంభించారు. తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ సునీత, ఎస్ఐ మహేంద్రనాథ్ పాల్గొన్నారు.

కోదాడ రూరల్, : కోదాడ పట్టణం హుజూర్‌నగర్ రోడ్డులోని అయ్యప్ప స్వామి దేవాలయంలో దాతలు ఇమ్మడి రమేశ్, సంధ్య, సుంకర నాగయ్య, అనసూర్య సహకారంతో బుధవారం మాలధారులకు అన్నదానం ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు దాతలను సన్మానించారు.